# కస్టమ్స్@






అంతర్జాతీయంగా కరోనా సంబంధిత పరిస్థితుల నేపథ్యంలో కస్టమ్స్ విభాగం 24 గంటలూ నిర్విరామంగా పని చేస్తోందని ఆ శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ జేసీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రాణ రక్షక మందులు, పరికరాలతో పాటు ఇతర వస్తువులు, మిషనరీల ఎగుమతి-దిగుమతులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన శుక్రవారం 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

- మెడికల్ ఎమర్జెన్సీ నేపథ్యంలో నిరంతర సేవలు
- నగరానికి కొరియా, చైనా నుంచి వెంటిలేటర్లు
- ఇక్కడి నుంచి బ్రెజిల్‌కు హైడ్రాక్సీ క్లోరోక్విన్
- డిమాండ్‌తో భారీగా పెరిగిన ఎయిర్‌కార్గో చార్జీలు
- 'సాక్షి'తో ప్రిన్సిపల్ కమిషనర్ జేసీ చంద్రశేఖర్

2లో▸

## కస్టమ్స్@24/7

**సాక్షి, సిటీబ్యూరో:** ప్రపంచంలోనే ఉన్న అతి పెద్ద బల్క్‌డ్రగ్ ఉత్పాదక నగరాల్లో హైదరాబాద్ ఒకటి. లాక్‌డౌన్ నేపథ్యంలో కొన్ని పరిశ్రమలు మూత పడినా భారీ స్థాయిలోనే ఔషధాలు, ఆ సంబంధిత రసాయనాలు ఉత్పత్తి అవుతూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై నిషేధం ఎత్తివేయడంతో కరోనా నిరోధక ఔషధాలైన హైడ్రాక్సీ క్లోరోక్విన్‌తో (హెచ్‌సీక్యూ) పాటు పారాసిటమాల్, దాని అనుబంధ ఔషధాలు, రసాయనాలు నగరం నుంచి బ్రెజిల్‌కు ఎగుమతి అవుతున్నాయి. కరోనా ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్, వెంటిలేటర్లు చైనా, దక్షిణ కొరియాల నుంచి దిగుమతి అవుతున్నాయి. వీటిలో ఏ కన్‌సైన్‌మెంట్ అయినా గరిష్టంగా 24 గంటల్లో క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కేవలం ఔషధాలు, ఆహార సంబంధిత పదార్థాలతో పాటు అన్ని కన్‌సైట్‌మెంట్లను క్లియర్ చేస్తున్నాం. కర్మాగారాలకు అవసరమైన యంత్రాలు, మందుల ప్యాకింగ్‌కు అవసరమైన పదార్థాల ఎగుమతులు-దిగుమతులు జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా విమానయాన సర్వీసులు ఆగిపోవడంతో ఎయిర్‌కార్గో రవాణా తగ్గింది. ప్రస్తుతం ఎయిర్‌కార్గో చార్జీలు ఐదు నుంచి ఏడు రెట్లు పెరగడంతో అత్యంత అవసరమైనవి మాత్రమే దీని రవాణా అవుతున్నాయి. అత్యధికం ఓడల్లో వచ్చి ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపోల (ఐసీడీ) క్లియర్ అవుతున్నాయి. ఎయిర్‌కార్గో శంషాబాద్‌లో ఉండగా... ఐసీడీలు సనత్‌నగర్‌తో పాటు తిమ్మాపూర్‌లో ఉన్నాయి. ఈ మూడూ తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ అవసరాలను తీరుస్తున్నాయి. సంప్రదాయ విధానాలకు భిన్నంగా తాజా పరిగణామాలను బట్టి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐటీసీ) ఆదేశాలు, సూచనల్ని పరిగణలోకి తీసుకుని కస్టమ్స్ విభాగం విధులు నిర్వర్తిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా సప్లయి చైన్ ఆగకూడదనే అంశానికీ ప్రాధాన్యం ఇస్తున్న కస్టమ్స్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. నగరానికి దిగుమతి అయ్యే వస్తువుల్లో అత్యధికం చైనా నుంచే వస్తున్నాయి. ఈ కన్‌సైన్‌మెంట్ల క్లియరెన్స్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ పూర్తిస్థాయి శానిటైజింగ్ చేస్తున్నారు. లాక్‌డౌన్ అమలులో ఉండటంతో ఐసీడీలకి వచ్చిన కొన్ని కంటైనర్లు క్లియర్ కాకుండా ఆగిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా లాక్‌డౌన్ ముగుస్తుండటంతో అక్కడ ఉత్పత్తి పునః ప్రారంభమై భారీగా కంటైనర్లు వచ్చే ఆస్కారం ఉంది. అలా జరిగితే ఇబ్బంది లేకుండా ప్రస్తుతం ఉన్న వాటికి క్లియర్ చేసుకునేలా కస్టమ్స్ అధికారులు వర్తకుల్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ సరుకు రవాణాను ఎక్కడా అడ్డుకోకుండా పోలీసు విభాగం సైతం ఆదేశాలు ఇచ్చింది. డీజీపీ కార్యాలయంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ముగ్గురు కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్లు పని చేస్తూ, ఉన్నత స్థాయి సమన్వయ కమిటీలో విధులు నిర్వర్తిస్తున్నారు. కరోనా మందులు, పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ పేరుతో తక్కువ నాణ్యత కల వస్తువుల్ని మార్కెట్‌లోని విరజిమ్మే ఆస్కారం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కస్టమ్స్ విభాగం తమ విధుల నిర్వహణలో మార్పు చేర్పులు చేసుకుంటోంది. సరుకు క్లియరెన్స్ చేయడానికి, రానున్నడిమాండ్‌ను తట్టుకోవడానికి అనువుగా 24 గంటలూ క్లియరెన్స్ విధులు నిర్వర్తించడానికి అటు ఎయిర్ కార్గో, ఇటు ఐసీడీల్లోని కస్టమ్స్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు.

### పోలీసులకు హ్యాట్సాఫ్

ప్రస్తుతం అన్ని విభాగాల కంటే ఎక్కువ హార్డ్ వర్క్ చేస్తున్నది పోలీసులు. కుటుంబాలను వదిలి, ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి నిర్విరామంగా రోడ్లపై విధులు నిర్వర్తించడం అంటే మాటలు కాదు. ఆ పని భారం, ఒత్తిడి నేపథ్యంలో చిన్న చిన్న పొరపాట్లు జరిగే ఆస్కారం ఉంది. దీన్ని అందరం అర్థం చేసుకుని సర్దుకుపోవాలి. క్షమించరాని, ఉద్దేశపూర్వక తప్పిదమైతే కచ్చితంగా ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి.

THE TIMES OF INDIA

# Customs sleuths on alert to prevent import of fake medicines

TNN | Apr 5, 2020, 02.05 PM IST



HYDERABAD: To make sure that organised crime networks don't supply fake medicines and other equipment for Covid-19 treatment, sleuths from the Customs department are keeping a close watch on the imports of medicines, Personal Protection Equipment (PPE) and related items. Customs officials, also want to keep the supply chain intact during the lockdown, therefore they are clearing all cargo - both essential and non essential items - on a priority basis at the Inland Container Depots in Sanathnagar and Air Cargo Terminal in Shamshabad.

Recently, M Ajit Kumar, chairman of Central Board of Indirect Taxes and Customs (CBIC), had written to the staff asking them to ensure 24x7 customs clearance for smooth supply of essential goods and services. "While making every possible effort to facilitate legitimate trade, frontline officers need to be vigilant to thwart potential vulnerabilities in international supply chain including counterfeit medicines, Personal Protection Equipment and related items. As stated by WCO (World Customs Organisation), criminal organisations have turned this global pandemic into an opportunity to carry out their fraudulent activities," he stated.

"In the wake of Covid-19, there is going to be import of medicines, test kits, ventilators, masks and PPEs in the future. Our job is to ensure no counterfeits or spurious items enter the country," said a Customs official.

Due to the lockdown, cargo transportation work at Air Cargo Terminal and Inland Container Depot (ICD) had almost came to a naught. However, under the supervision of Mallika Arya, chief commissioner of GST& Customs Hyderabad Zone, officials started coordinating with the Telangana police and movement of cargo started from ICD and Air Cargo.

Among the most relevant items that landed at ICD are 120 units of ventilators from USA. Apart from ventilators, items like, iron scrap, waste paper, transformers lamination, amorphous ribbon, soda ash, organic chemicals and electronic equipment, mostly from China, also arrived at Air Cargo and ICD.

However, Covid-19 has made an impact on the revenue of Hyderabad Customs. In 2018-19 financial year, from Basic Customs Duty (BCD) and Integrated Goods and Services Tax (IGST), Rs 1482 crore and Rs 3082 crore revenue was generated in Hyderabad GST & Customs Zone. Though the target was Rs 5000 crore for the financial year 2019-20, Customs and GST departments were able to collect only Rs 1258 crore CBD and Rs 2869 crore IGST.

"The main difference was in the month of March. In March 2019, Rs 223 crore CBD and Rs 1772 core IGST was collected and in March 2020 Rs 49 CBD and Rs 150 crore IGST was collected," said a source from the Customs department.

THE TIMES OF INDIA

# 50kg flu drug exported to Indonesia on special flight

TNN | Apr 9, 2020, 04.30 AM IST



HYDERABAD: Customs officials of Hyderabad cleared Oseltamivir Phosphate, an anti-viral medication used for treatment of influenza, on a priority basis for export to Indonesia on Wednesday.

According to customs officials, the shipment of the life-saving drug valued at $1.75 lakh and weighing 50kg, had arrived at air cargo complex, Hyderabad, for export to Medan in Indonesia. The medicine was to be lifted from Hyderabad to Indonesia on a special relief flight operated by Garuda Indonesia.

However, since the airline did not have scheduled operations in Hyderabad, the exporter faced difficulty in incorporating the airway bill number and registering the goods for export.

Customs officers at the air cargo complex coordinated with the exporter, airline, customs broker and Indonesian embassy representatives on the night of April 7 and cleared the medicine for export on a non-scheduled flight on Wednesday.




[Hyderabad Tops Exporting Drugs | Customs Principal Commissioner Chandrasekhar Interview]